క్లుప్తంగా

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఏన్కూరు: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్, నారాయణ, కృష్ణ, దర్గయ్య, నర్సింహారావు, సురేష్ పాల్గొన్నారు.

రైతునేస్తం అవార్డు అందుకున్న రాణాప్రతాప్



వైరారూరల్: మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రీసెర్చ్ అండ్ ఎక్స్టెన్షన్ అడ్వైజరీ కౌన్సిల్ మెంబర్ తుమ్మల రాణాప్రతాప్ శనివారం రాత్రి ఎన్టీఆర్ జిల్లాలోని గన్నవరం స్వర్ణభారతి ట్రస్ట్ భవన్ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చేతుల మీదుగా రైతు నేస్తం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అభ్యుదయ రైతు రాణాప్రతాప్‌కు శాలువాతో ఘనంగా సత్కరించి అవార్డును అందజేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాసరావు, పద్మశ్రీ వెంకటేశ్వరరావు, రాధ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారం



దాచాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వైరారూరల్: మండలంలోని దాచాపురం, గొల్లపూడి, గొల్లెనపాడు తదితర గ్రామాల్లో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌ను గెలిపించాలని కోరుతూ.. ఆదివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గరికపాడు సొసైటీ చైర్మన్ అయిలూరి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, రామిశేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు అందించాలి



రెగ్యులేటర్ వద్ద ధర్నా చేస్తున్న రైతులు

ఏన్కూరు: సాగునీరు లేక పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ధర్నాకు దిగారు. మండలంలోని ఆరికాయలపాడు మేజర్ హైనంపల్లి తండ మైనర్ కాల్వలకు నీటిని విడుదల చేయాలని కోరుతూ.. తిమ్మారావుపేట రెగ్యులేటర్ వద్ద రైతులు ఆదివారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రెగ్యులేటర్ తలుపులు దించి తమ కాలువలకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పేకాట స్థావరంపై దాడి

కల్లూరు: కల్లూరు పంచాయతీ పరిధిలోని బోడిమల్లె గ్రామ సమీపంలోని ఓ మామిడి తోటలో పేకాట స్థావరంపై ఆదివారం ఎస్సై పి.రఘు ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి రూ.5,500 నగదు, 4 సెల్‌ఫోన్‌లు, మూడు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

బస్వాపురం గ్రామ సమీపంలో..

చింతకాని: మండలంలోని బస్వాపురం గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న స్థావరంపై ఆదివారం పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న వారిలో ఇద్దరిని పట్టుకోగా నలుగురు వ్యక్తులు పారిపోయారు. మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

నాగభూషణంకు నివాళి

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు జక్కా నాగభూషణం(71) గుండెపోటుతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రసాదు, నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి తోట రామాంజనేయులు, యంగల ఆనందరావు, కాంగ్రెస్ పీసీసీ కార్యదర్శి కిషోర్, నాగేశ్వరావు, దుర్గారావు, ఎంపీటీసీ మహేశ్వరి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు.



సత్తుపల్లిటౌన్: శ్రీకృష్ణమందిరంలో అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు

బాలా త్రిపుర సుందరీదేవిగా.. అమ్మవారు

మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రత్యేకంగా అలంకరించిన మండపాలలో అమ్మవారు కొలువుతీరారు. అమ్మవారు మొదటిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దంపతులు పీటలపై కూర్చొని పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన చక్కెరపాయసం, పులిహోర నైవేద్యంగా పెట్టారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించనున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



తల్లాడ: బాలా త్రిపుర సుందరీదేవి అవతారంలో అమ్మవారు



వైరా: అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



ఏన్కూరు: బాలా త్రిపుర సుందరీదేవిగా కనకదుర్గమ్మ



చింతకాని: మత్కేపల్లి గ్రామంలో దుర్గాదేవికి పూజలు చేస్తున్న భక్తులు



కొణిజర్ల: గంగపాలెంలో..



బోనకల్: పూజలు నిర్వహిస్తున్న భక్తులు



పెనుబల్లి: వీఎంబంజర్ ఎన్నెస్పీ కాలువ వద్ద..



వైరారూరల్: కొండకొడిమలో..



కారేపల్లి: మెయిన్ రోడ్డులో పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా బతుకమ్మ వేడుకలు

సత్తుపల్లిటౌన్/తల్లాడ/పెనుబల్లి/కొణిజర్ల: బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ మహిళలు రెండోరోజు ఆదివారం వాడవాడలా బతుకమ్మ ఆడారు. దసరా ఉత్సవాల్లో భాగంగా సత్తుపల్లి పట్టణం, కొణిజర్ల, తల్లాడ, పెనుబల్లి గ్రామాల్లోని మహిళలు పిల్లలు, యువతులు కోలాట నృత్యాలు చేస్తూ.. రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆడారు.



సత్తుపల్లిటౌన్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



తల్లాడలో బతుకమ్మలతో మహిళలు



కొణిజర్ల: బతుకమ్మల వద్ద పూజలు చేస్తున్న సర్పంచ్ రామారావు



పెనుబల్లి: బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్న మహిళలు

మధిర డిపోలో గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్

మధిర/సత్తుపల్లిటౌన్: ఆర్టీసీ ఉద్యోగులు దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి పండుగలకు బస్సుల్లో ప్రయాణించే ప్రతి ప్రయాణికున్ని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుస్తూ సంస్థను లాభాల బాటలోకి తీసుకెళ్లాలని మధిర, సత్తుపల్లి డిపో మేనేజర్లు ఎస్.దేవదానం, యు.రాజ్యలక్ష్మిలు తెలిపారు. ఆదివారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు.. డిపో ఆవరణలో గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ లోగో జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ నెల 15 నుంచి వచ్చే ఏడాది జనవరి 22 వరకు.. 100 రోజుల పాటు టీఎస్ ఆర్టీసీ పండుగా అని పేర్కొన్నారు. ఈ వందరోజుల అవకాశాన్ని ఆర్టీసీ సిబ్బంది వినియోగించుకుని సంస్థ లాభాల కోసం కృషి చేయాలన్నారు. యాజమాన్యం ఇటీవల ప్రవేశపెట్టిన అన్ని చాలెంజ్‌లను విజయవంతంగా చేసిన విధంగానే గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్‌ను విజయవంతం చేయాలన్నారు. శబరిమలై భక్తులకు సూపర్‌లగ్జరీ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అయ్యప్పస్వాములు ఎవరైనా బస్సులు కావాల్సినట్లైతే సత్తుపల్లి డిపోలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ సాహితి, సూపర్‌వైజర్లు వీడీ రెడ్డి, సుబ్బారావు, ఏడీసీలు బాలస్వామి, వెంకటయ్య, కాంతారావు, తిరుపతయ్య, ఆర్టీసీ ట్రాఫిక్ సూపర్‌వైజర్స్, గ్యారెజ్ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లు తదితరులు పాల్గొన్నారు.



మధిర: డిపోలో ఆర్టీసీ గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మేనేజర్ దేవదానం



సత్తుపల్లిటౌన్: మాట్లాడుతున్న ఆర్టీసీ డీఎం రాజ్యలక్ష్మి

భట్టి గెలుపునకు కృషి చేయాలి



మామునూరులో మాట్లాడుతున్న మల్లు నందిని

ఎర్రుపాలెం: మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క గెలుపునకు మరోసారి ప్రతీ ఒక్క కార్యకర్త, నాయకుడు సమష్టిగా కృషి చేయాలని మల్లు నందిని కోరారు. ఆదివారం మండలంలోని మామునూరు పేట చెరువు సమీపంలో పలువురు నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. భట్టి గెలుపుకు వ్యూహాత్మకంగా పని చేయాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, మండల కమిటీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు నర్సింహారావు, శ్రీనివాసరావు, లక్ష్మణరావు, రాజీవ్‌గాంధీ, తిరుపతమ్మ, నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శంకర్, నారాయణ, జానకి శివ, వెంకటరత్నం, ప్రసాదరెడ్డి, రంగారెడ్డి, పిచ్చిరెడ్డి, బాబురావు, జనార్దన్, శ్రీనివాసరావు, వాసు తదితరులున్నారు.

ఆర్థిక సాయం



మెడిసిన్ విద్యార్థినికి నగదు అందిస్తున్న దృశ్యం

వైరారూరల్: మండలంలోని తాటిపూడి గ్రామానికి చెందిన ముచ్చపోతుల మౌనిక, సాయిప్రియ అక్కాచెల్లెళ్లు ఇటీవల ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించారు. ఈ సందర్భంగా ప్రవాస భారతీయులైన నల్లమోతు సత్యం కుమారులు, కోడళ్లు మెడిసిన్ విద్యార్థినులకు రూ.50 వేలు సాయం చేయడంతో.. ఆ నగదును ఆదివారం నల్లమోతు రాంబాబు విద్యార్థినులకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ భట్టా పెద్దభద్రయ్య, మాజీ సర్పంచులు రంగారావు, వాసు, రైతు బంధు గ్రామ కన్వీనర్ గోపాలకృష్ణ, వెంకటేశ్వర్లు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ యూత్‌కు ఉత్తమ అవార్డు



సుధీర్‌కు అవార్డు అందజేస్తున్న ఇన్‌కమ్‌టాక్స్ కమిషనర్ జీవన్‌లాల్

కొణిజర్ల: మండలంలోని పల్లిపాడుకు చెందిన ఫ్రెండ్స్ యూత్‌కు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు బెస్ట్ యూత్ అవార్డును ప్రధానం చేశారు. ఆదివారం ఫౌండేషన్ 20వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇన్‌కమ్ టాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాల్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. శ్రీనివాసరామానుజన్ ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మా అమరేష్, కోఆర్డినేటర్ దాసరి రమేష్, కొమ్మిన్ని కిషోర్, మేడా మోహన్‌రావు, నరసింహారావు, మీరా, మురళి, సీత తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం



వైరా: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ భారవి, డాక్టర్ సుబ్బారావు

వైరా: వైరాలోని బోడేపూడి కళానిలయం వారిచే ప్రతీ నెలా 3వ ఆదివారం నిర్వహించే ఉచిత వైద్య శిబిరం ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు చీకటి భారవి మాట్లాడుతూ.. 2015లో ప్రారంభమైన వైద్య శిబిరం నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో వైద్య, విద్యారంగాల్లో కార్పొరేట్ శక్తులు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నాయన్నారు. సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, మాదినేని రజని, గుడిమెట్ల రజిత, మోహనరావు, ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లూర్దుమాతా ఆస్పత్రిలో..

తల్లాడ: తల్లాడలో ఆదివారం లయన్స్‌క్లబ్, యశోద హాస్పటల్ ఆధ్వర్యంలో లూర్దుమాతా ఆస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ యశోద ఆస్పటల్ వైద్యులు, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ కె.ఎస్.సోమశేఖర్‌రావు లివర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, కార్యదర్శి సంబూరి కనకదుర్గ ప్రసాద్, కర్నాటి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

క్రైస్తవ భక్తులకు అన్నదానం



అన్నం వడ్డిస్తున్న వీఆర్‌ఓ ఏసురత్నం

ఎర్రుపాలెం: మండలంలోని దళితవాడలోని బాప్టిస్టు చర్చికి వచ్చిన క్రైస్తవులకు గ్రామానికి చెందిన సంఘస్తుడు, వీఆర్‌ఓ పి.ఏసురత్నం ఆదివారం తన ఇంటి వద్ద అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఆదివారం భక్తులకు అన్నదానం వితరణ చేస్తామని తెలిపారు.

బెస్ట్ కరస్పాండెంట్‌గా కృష్ణారావు

కల్లూరు: శ్రీనివాస రామానుజన్ 20వ వార్షికోత్సవం, అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన సార్చ్ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డుకు స్థానిక సెంచరీ టెక్నో స్కూల్, కరస్పాండెంట్ ఏగుపాటి కృష్ణారావును 'ది బెస్ట్ కరస్పాండెంట్ అవార్డ్'తో సత్కరించారు. ఈ సందర్భంగా సెంచరీ టెక్నో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది కృష్ణారావును అభినందించారు.

నాన్న స్ఫూర్తితో రాజకీయాల్లోకి..



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకురాలు అరుణ

సత్తుపల్లిటౌన్: సేవ చేయాలనే సంకల్పంతో నాన్న స్ఫూర్తితో రాజకీయాల్లోకి వస్తున్నానని పాలేరు మాజీ ఎమ్మెల్యే కత్తుల శాంతయ్య కుమార్తె కత్తుల అరుణ అన్నారు. ఆదివారం సత్తుపల్లిలో ఆమె విలేకరుల మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తరపున 1962–77 వరకు వరుసగా మూడుసార్లు పాలేరుకు నాన్న కత్తుల శాంతయ్య ఎమ్మెల్యేగా పని చేశారని పేర్కొన్నారు. తాను 20 ఏళ్లుగా లయన్స్‌క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కోసం గతంలో రెండుసార్లు ప్రయత్నించినా రాలేదని.. సత్తుపల్లి టిక్కెట్ కోసం ప్రయత్నిస్తున్నానన్నారు. కాంగ్రెస్ అధిష్టానం సీటు ఎవరికి ఇచ్చినా సహకరిస్తానన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

తల్లాడ: చిన్ననాటి స్నేహితులంతా ఒకేచోట చదువుకున్నారు. పది పూర్తైన తర్వాత కొంతమంది ఉద్యోగంలో స్థిరపడగా.. మరికొంత మంది వ్యాపారం ఇతరత్ర రంగాల్లో స్థిరపడ్డారు. తల్లాడలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1995–96 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులందరూ ఆదివారం స్థానిక జీఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఒకరినొకరు పలకరించుకొని ఆనాటి స్మృతులను స్మరించుకున్నారు. ఆనాటి గురువులు రామక్రిష్ణ, కిషోర్‌బాబు, హైమావతి, క్రిష్ణయ్య, తిరుపతిరెడ్డి, బాబు, ప్రదీప్‌లను పూలమాల, శాలువాలతో సన్మానించారు. రోజంతా ఉల్లాసంగా గడిపారు.

108 మంది భవాని దీక్ష మాలధారణ

సత్తుపల్లిరూరల్: మండలంలోని బుగ్గపాడు గ్రామంలోని శ్రీకనకదుర్గాదేవి ఆలయంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గురుస్వామి యార్లగడ్డ దయానంద్ ఆధ్వర్యంలో 108 మంది భక్తులు భవాని దీక్ష మాలధారణ చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అఖండ దీపారాధన, మంటపారాధన, విఘ్నేశ్వరపూజ, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన పూజలు నిర్వహించారు. మాలాధారణ చేసిన భవాని భక్తులకు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని గురుస్వామి యార్లగడ్డ దయానంద్ తెలిపారు.



భవాని దీక్ష మాలధారణ చేస్తున్న 108 మంది భక్తులు

బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించి అభ్యర్థులకు బీ ఫామ్‌లు అందజేసిన సందర్భంగా వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో ఆ పార్టీ నాయకులు బాణసంచా పేల్చి, స్వీట్లు పంచుతూ.. సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. సీఎం ప్రకటించిన మేనిఫెస్టోతో ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. దేశానికి ఆదర్శంగా సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్న కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా: బాణసంచా పేలుస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



సత్తుపల్లి: సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



తల్లాడలో..



కల్లూరులో సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



పెనుబల్లి: వీఎంబంజర్ రింగ్ సెంటర్‌లో..



కారేపల్లిలో..